అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 16 జనవరి 2025 పేజీలు : 04

# అంగరంగ వైభవంగా మంత్రి జన్మదిన వేడుకలు

- అడుగడుగునా అభిమానుల నీరాజనాలు ..
- జనసంద్రమైన పట్టణం ..రహదారులు మెయిన్ బజార్లు పసుపు ఫ్లెక్సీల మయం
- ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భారీ ర్యాలీ ..
- రక్తదానం ఉచిత వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు





రాష్ట్ర మంత్రి సవిత జన్మదిన వేడుకల దృశ్య మాలిక

**పెనుకొండ జనవరి 15 ప్రభాతవార్త**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మాత్యులు సంజీవరెడ్డి గారి సవిత జన్మదిన వేడుకలు పట్టణంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు జన సందోహం మధ్య మంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించు కొన్నారు. ఉదయం ఐదు గంటలకే పట్టణంలోని ఐ ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలకు శ్రీకారం చుట్టారు .తదనంతరం తోటగిరిలోని మంకాలమ్మ, ఊరు వాకిలి ఆంజనేయస్వామి దేవాలయాలో 101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తదనంతరం ప్రసిద్ధిగాంచిన శ్రీ బాబా ఫక్రుద్దీన్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలలో మంత్రికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కల్పించాలని పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పూజలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో శ్రీ వాసవి ధర్మశాల లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు .శిబిరంలో పలు వ్యాధులకు చికిత్సలు వైద్యము చేశారు పెద్ద ఎత్తున స్పందన లభించింది. పట్టణంలోని ఎస్వీఆర్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు శిబిరానికి అనిహాస్పందన లభించింది. ప్రభుత్వ వైద్యశాలలో



రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలో క్రికెట్ టోర్నీ నిర్వహించి విన్నర్స్ , రన్నర్స్. లకు బహుమతులు అందజేశారు. జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రహదారులు, మెయిన్ బజార్. లగుండా పసుపు ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున నెలకొల్పారు. జన్మదిన వేడుకలకు నియోజకవర్గ పరిధిలోని రొద్దం పరిగి సోమందేపల్లి గోరంట్ల పెనుకొండ మండలాల నుండి వేలాదిమంది నాయకులు కార్యకర్తలు తరలిరావడంతో పట్టణం జనసంద్రంగా మారింది యువకులు కార్యకర్తలు ర్యాలీలు అడగడగన భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు సవితమ్మ జిందాబాద్ తెలుగుదేశం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళల పెద్ద ఎత్తున తరలివచ్చి తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. యువత ఉత్సాహంతో దారి పొడవునా చిందులు తొక్కారు. గ్రామాలలో ఆమెకు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కల్పించాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ఆమెకు పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రహదారుల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మారుతాయి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్



రహదారుల సలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్



గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి సత్తి కుమార్ యాదవ్

**బత్తలపల్లి, జనవరి 15 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టి గ్రామాల రూపురేఖలను మారుస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని యర్రాయపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ. 9లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును కూటమి నేతలు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శ్రీసత్యసాయి జిల్లాలోని యర్రాయపల్లి గ్రామంలోనే మొదటిసారిగా అడుగుపెట్టానని, ఈ గ్రామంలోనే అభివృద్ధి పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేక కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించడంతో కంపెనీలు నెలకొల్పడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. రూ.2.80 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులు ప్రతి శాఖలోనూ కుప్పలుగా పేరుకుపోయిందన్నారు వైద్య ఆరోగ్యశాలలోనే రూ.8,500 కోట్లు అప్పు ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి కోసం రూ.1,500 కోట్లు విడుదల చేశామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ నిధుల విడుదలకు కసరత్తు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా యర్రాయపల్లి నుంచి చియ్యేడు, యర్రాయపల్లి నుంచి జాతీయ రహదారి వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రామం ప్రక్కనే వెలుతున్న పీఏబీఆర్ కుడి కాలువకు పైపులు అమర్చి కుంటలు, చెక్ డ్యాంలకు నీరు విడుదల అయ్యేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు గ్రామంలో అర్హులైన వారికి నివేశ స్థలాలు గృహనిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణంత, ఎంపీడీఓ నరసింహనాయుడు, ఏపీఎం సుదర్శన్ రాజు, ఏపీఓ అదెప్పు, టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు చల్ల శ్రీనివాసులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# నమో నారసింహా

- వైభవంగా నృసింహుడి పార్వేట ఉత్సవం
- వేలాదిగా తరలి వచ్చిన భక్తాదులు




సామూహికంగా పాలపొంగు ఉత్సవం, పార్వేట ఉత్సవానికి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు




శ్రీవారి పల్లకి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట , శ్రీవారి సేవలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జనవరి 15 ప్రభాతవార్త**

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతియేటా నిర్వహించే పార్వేట ఉత్సవంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఖాద్రిలక్ష్మీనరసింహస్వామి పార్వేటి ఉత్సవం కోలాహలంగా కొనసాగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని శ్రీవారి పల్లకి మోసారు.

ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా కదిరి ప్రాంతం నుంచి కాక, కర్ణాటక, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఉత్సవాన్ని చిన్నారుల నుంచి వృద్ధులు సైతం ఉత్సాహంగా తిలకించారు. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి పార్వేటి ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ఆలయంలో స్వామివారికి నిత్య పూజలు, అర్చన నిర్వహించారు. అనంతరం 9 గంటల నుంచి శ్రీవారు ఆలయం నుంచి గ్రామీణ కోలాటాలతో ఘనంగా శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరవీధుల గుండా స్వామివారు కదిరి కొండ ప్రాంతానికి భక్త జనుల మధ్య తరలించారు. గోవింద నామస్మరణల మధ్య తరలించిన శ్రీవారిని శిరోభారం పేరిట అలంకరించినట్లు పురానాల కథనం అని అర్చకులు తెలిపారు. అలకబాతానికి శ్రీవారిని ఉత్సవ పరిచేందుకు అలమలపడానికి పులిపార్వేట కార్యక్రమానికి నాటి రోజుల్లో నిర్వహించే తీరును నేటికీ మకర సంక్రాంతి వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్నట్లు అర్చకులు పేర్కొన్నారు. అనంతరం పారిశ్రామిక వాడలో ఉన్న పాలు మరిగింపు మండపం వద్ద పాలు పొంగు కార్యక్రమం పూర్తి చేశారు. పూజల అనంతరం పార్వేట ఉత్సవం కుందేలును ఉత్సాహంగా జనంలోకి వదిలారు. వదిలిన కుందేలును పట్టుకోవడానికి యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్వేట ఉత్సవాన్ని భక్త జనం ఆసక్తిగా తిలకించారు. పార్వేట అశేష జన భక్తుల మధ్య సాయంత్రం వరకు జాతరను తలపించే రీతిలో ఆ ప్రాంతం కిక్కిరిసింది. అనంతరం పార్వేట ఉట్టి వద్దకు శ్రీవారు చేరుకుని భక్తులకు ధర్శనమిచ్చారు. తర్వాత పట్టణ తిరవీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ స్వామివారు ఆలయానికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో సిఐ డివి.నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నరేంద్రల ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వెండిదండు శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుకండి : ప్రభుత్వ విప్ కాలవ



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, జనవరి 15 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో దాతలు విరివిగా పాల్గొనాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివవాసులు పిలుపునిచ్చారు. పట్టణంలోని తన స్వగృహంలో బుధవారం రాయదుర్గం పట్టణ టిడిపి నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అవసరమైన వారికి, ఆపదలో ఉన్నవారికి విశేష వైద్య సేవలు అందిస్తోందన్నారు. తలసీమియా వ్యాధి బాధితులకు, అత్యవసరమైన వారికి రక్తాన్ని అందిసూనత ఆపదలో ఉన్నవారికి సాయం నిలుస్తోందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి యేటా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం శిభిరం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా 30వేల యూనిటన్ల రక్తాన్ని దాతల నుండి సేకవరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజినేయ కళ్యాణమంటపంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించన్ను రక్తదాన శిబిరంను ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో దాతలు నుండి 500యూనిట్ల రక్తాన్ని సేకవరించాలని లక్ష్యంగా పెట్టుకున్నటున్ల తెలిపారు. అందులో 400యూనిట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ కు, మరో వంద యూనిటున్ల బళ్ళారిలోని ప్రభుత్వ వైద్యశాలకు అందిస్తామన్నారు. రాయదుర్గం ప్రాంత వాసులు అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం బళ్ళారికి ఎక్కువగా వెళుతున్నందున బళ్లారి ఆసుపత్రికి ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఉచిత రక్తదాన శిబిరంలో దాతలు విరివిగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు



బాలల మధ్య మంత్రి జన్మదినం



2 లక్షలు చెక్ అందిస్తున్న మంత్రి సవితమ్మ

**హిందూపురం టౌన్ జనవరి 15 ప్రభాతవార్త**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తన జన్మదిన వేడుకలను హిందూపురం లోని అనాధ పిల్లల ప్రేమ సదన్ నందు బుధవారం నిరాడంబరంగా జరుపుకున్నారు.

చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి ఎంతో ఆప్యాయతతో తినిపించారు. తదుపరి పిల్లలందరికీ కొత్త దుస్తులను ప్రధానం చేశారు. సవితమ్మతో పాటు ఆమె తనయుడు కూడా ఇక్కడే బర్త్ డే వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి మంత్రి పదవి వచ్చిన తర్వాత కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం విశేషం. ఈ సందర్భంగా ప్రేమ సదన్ నిర్వహణ కోసం రూ. 2 లక్షలు విరాళంగా నిర్వాహకులకు ఆమె అందజేశారు. తదుపరి చిన్నారులకు భోజనం వడ్డించి, ఆ తర్వాత వారితో కలిసి భోజనం చేశారు.

# సంక్రాంతి సంబరాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- వెంకటాపురంలో సాంప్రదాయం ఉట్టి పడేలా ముగ్గుల పోటీలు - మహిళలతో కలిసి పాదం కలిపిన ఎమ్మెల్యే సునీత




సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఎమ్మెల్యే సునీత

**రామగిరి, జనవరి 15 ప్రభాతవార్త**

రామగిరి మండలం వెంకటాపురంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అందమైన రంగవల్లులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేశారు. మొదటి మూడు స్థానాల విజేతలకు 20 నుంచి 15వేలు విలువైన సెల్ ఫోన్లను, తర్వాతి మూడు స్థానాల విజేతలకు 2వేల నుంచి ఒక వెయ్యి రూపాయల నగదు బహుమతిగా అందజేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్టీల్ ప్లేట్లను బహుమతిగా పంపిణీ చేశారు. మరోవైపు మద్య పానంతోపాటు ఇతర దుర్వ్యసరాల వల్ల జరిగే అనర్థాలను, వాటి వలన కుటుంబ సభ్యులకు కలిగే ఇబ్బందులను గ్రామస్తులకు ఆమె వివరించారు.

గ్రామంలో మహిళలు సరదాగా నృత్యాలు చేయగా, వారితో ఎమ్మెల్యే సునీత పాదం కలిపారు. ఈ ఉత్సవాలలో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న ఐఏఎస్ డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంటి



కలెక్టర్ ఇతర అధికారులతో మాట్లాడుతున్న శ్రీరామ్

**పుట్టపర్తి టౌన్ జనవరి 15 ప్రభాతవార్త**

సత్యసాయి సమాధిని దర్శించుకున్న ఐఏఎస్ డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంటి దర్శించుకున్నారు. మంగళవారం సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆయన బెంగుళూరు నుంచి కారులో ప్రశాంతి నిలయానికి వచ్చారు. ఎల్ బి ఎస్ నేషనల్ అకాడమీ డైరెక్టర్ ముస్సోరి నుంచి ఆయన ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. ఆయనకు ప్రశాంతి నిలయంలో కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ట్రస్టు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. సత్యసాయి మహా సమాధి ని దర్శించుకున్న అనంతరం జిల్లా పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉన్నత అధికారులు అందరూ టీం గా ఏర్పడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. రాత్రి 8 గంటలకు ఇక్కడి నుంచి బెంగళూరు బయలుదేరి వెళ్లారు.

అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు 4
నేత్ర పర్వంగా పెద్ద చౌడేశ్వరిదేవి పంచమ జ్యోతుల మహోత్సవం
శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

02ATP27_02ATP27.qxd 15-01-2025 PM 10:41 Page 1



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**డి.హీరేహాళ్, జనవరి 15 ప్రభాతవార్త:**



సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు.

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు ప్రజలు పండుగలను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా డి.హీరేహాళ్ మండల ప్రజలు భోగి మంటలతో పాటు సంక్రాంతి సంబరాలు జరుపుకొని చివరి రోజు బుధవారం కనుమ పండుగతో సంక్రాంతి సంబరాలను ముగించారు. పండుగ సందర్భంగా ప్రజలు ఒకరికొక్కరు సంక్రాంతి శుభాంకాక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడుపుతూ వివిధ దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపించారు. మండల పరిధిలో ప్రసిద్ధి చెందిన గవి సిద్దేశ్వర, మహాలక్ష్మి, ఆలయాలతో పాటు మురడి ఆంజినేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపంచి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా దేవాలయాల్లో అర్చకులు స్వాములవార్లను వేకువ జామునే ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ లాంటి పూజలు జరిపించి మహా మంగళహారతి అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు పూజలోన్ల పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## సంక్రాంతి వేల రైతు ఇంట విషాదం

**- అధైర్య పడకండి ఆదుకుంటాం కన్వీనర్ శ్రీరాములు**

**బ్రహ్మసముద్రం జనవరి 15 ప్రభాతవార్త**



చనిపోయిన గొర్రెలు, ఆవులను పరిశీలిస్తున్న కన్వీనర్ శ్రీరాములు

మండలంలోని నంజాపురం గ్రామ పరిధిలో పొలాలలో యూరియా కలిపిన నీటి తొట్టిలో ఆవులు గొర్రెలు నీరు తాగడం వలన విష పూరితమై గొర్రెలు ఆవులు చనిపోయాయి విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు సంఘటన స్థలాన్ని పరిశీలించిన రైతులకు ధైర్యం చెప్పారు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు రైతు క్నైచెప్ప నంజపురం గ్రామం, 23 గొర్రెలు 03 ఆవులు మరణించడం జరిగింది రూ 356000/ ఆస్తి నష్టం బోయ జయన్న ఎర్ర కొండాపురం గ్రామం 03 గొర్రెలు మరణించడం జరిగింది. ఆస్తి నష్టం 36,000 రైతులకు ఆస్తి నష్టం జరిగినట్టు పశు వైద్యాధికారులు వివరించారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**శెట్టూరు, జనవరి 15 ప్రభాతవార్త.**



అక్రమ మద్యాన్ని చూపుతున్న అధికారులు

సంక్రాతి పండుగ సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సజ్ ఆఫీషర్, అనంతపురం వారి ఆదేశాలమేరకు ఎక్సజ్ నేరాలకు సంబంధించి కంబదూర్ ప్రొహిబిషన్ ఎక్సజ్ స్టేషన్ పరిధిలో ఈరోజు తెల్లవారు జామున దాడులు జరుపగా శెట్టురు మండలము, కైరేవు గ్రామానికి చెందిన కె. హనుమంతురాయుడు అనే వ్యక్తి దగ్గర 96 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ స్వాధీనము చేసుకొని అరెస్ట్ చేసినాము మరియు అదే గ్రామానికి చెందిన కె. గంగాధర్ అనే ఒక వ్యక్తి దగ్గర 96 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనము చేసుకొని పై ఇద్దరి వ్యక్తుల మీద కేసులు నమోదుచేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ దాడులలో డి టి ఎఫ్ జయానాథ్ రెడ్డి ఇన్స్పెక్టర్, ఎస్ ఐ రాజేంద్ర ప్రసాద్, స్టేషన్ ఎస్ ఐ శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ జాతరకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**శెట్టూరు, జనవరి 15 ప్రభాతవార్త.**

మండలంలోని చింతర్లపల్లి గ్రామంలో కొల్లాపురమ్మ గ్రామ జాతరకు గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బోయ తిప్పేస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకుని గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి మంజునాథ్, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పోస్ట్ రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా సంస్థాగత కార్యదర్శి తలారి సత్యప్ప, చింతర్లపల్లి సర్పంచ్ బాబురావు, నారాయణపురం సర్పంచ్ వెంకటేశులు, గొల్ల కరిన్న, నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షుడు చిన్నంపల్లి గిరి బాబు, గౌరయ్య, వీరాంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షుడు, విజయ్ కుమార్, ట్రేడ్ యూనియన్ కాసిం, ఎం. ఎస్ రాయుడు, ఆదిశేషులు, తిమ్మగానిపల్లి మల్లి, డి.సి.పల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టేళ్ల పోటీ ప్రారంభించిన బండి

**డి.హీరేహాళ్, జనవరి 15 ప్రభాతవార్త:**



పొట్టేళ్ల పోటీని ప్రారంభిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్రాంతా సంబరాల్లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలోని సిరిగే దొడ్డిలో యువకులు నిర్వహించిన పొట్టేళ్ల పోటీలను రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ప్రారంబించారు. మంగళవారం సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని హిందూ సాంప్రదాయబద్దంగా నిర్వహించే వివిధ పోటీల్లో బాగంగా ఆ గ్రామ యువకులు పొట్టేళ్ల పోలీలను నిర్వహించారు. ఈ నేపథ్యంలలో ఆ పోటీలు నిర్వహిస్తున్న యువకులు గ్రౌండ్ మేనేజర్ కిందింటి హరినాథ్, కప్పల రమేష్, సిరిగే మహేష్, ఎంఎల్ఏ రామకృష్ణ, మేనేజరున్న కిందింటి జైపాల్, కిందింటి రవి, కిందింటి రాజశేఖర్, కొక్కయ్యగారి సన్న, నక్క ఉమేష్‌ల ఆహ్వానం మేరకు బండి పొట్టేళ్ల పోటీల కార్యక్రమంకు హాజరయ్యారు. ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమతి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు అజయ్‌టైలర్ గుండా మేస్త్రి మారెన్న, నాయకుల తిప్పేస్వావమి, వాల్మీకి యూత్ నాయకుడు బండి హరీష్‌కుమార్లతో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంబించి తిలకించారు.

## హిందూపురంలో వరుస చోరీలు

**- తాళం వేసిన ఇండ్లు దొంగల టార్గెట్**

**హిందూపురం జనవరి 15 ప్రభాతవార్త**

హిందూపురం ప్రాంతంలో వరుసచోరీలతో దొంగలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. తాజాగా స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో చోరీ జరిగింది. కర్ణాటక బ్యాంకు ఉద్యోగి మురళి ఈనెల 12 న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లారు. తమ ఇల్లు దొంగతనానికి గురైనట్లు ఇరుగుపొరుగు వారినుంచి మంగళవారం సమాచారం తెలుసుకున్న మురళి అదేరోజు రాత్రి ఇక్కడికి వచ్చారు. ఇంటి తలుపుకు పక్కన ఉన్న చిన్నపాటి గ్లాస్‌డోర్ ను పగులగొట్టిన దొంగలు సునాయాసంగా లాక్ ఓపెన్ చేసిచోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ గురైనట్లు గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు క్లూస్‌టీంను రంగంలోకి దించి ఆధారాలను సేకరించే ప్రయత్నంచేశారు. ఇదిలా ఉండగా హిందూపురం ప్రాంతంలో దొంగతనాలు తరచుగా జరుగుతూ ఉండడం సాధారణంగా మారింది. కొద్దిరోజుల కిందట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, విద్యానగర్‌లలో ఇంట్లో దొంగలుపడి భారీ చోరీలకు పాల్పడ్డారు. అదేవిధంగా చిన్న మార్కెట్ సమీపంలోని మెయిన్ బజార్ ప్రధాన రహదారి పక్కనే తాళం వేసి ఉన్న ఇంటిలో ప్రవేశించిన దొంగలు 20 తులాల బంగారం, రూ 50 వేలు నగదు చోరీ చేశారు. కొద్దిరోజుల కింద టహిందూపురం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతేబిదనూర్ లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో దొంగలు దూరి హుండీ పగలగొట్టి నగదు చోరీ చేసి సీసీ కెమెరాలను, హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకెళ్లారు. అంతకుముందు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ గుడ్డం రంగనాథస్వామి ఆలయంలో హుండీ పగలగొట్టి నగదు అపహరించారు. దుండగులు పగటిపూట రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇండ్లను సెలెక్ట్ చేయడం.. అర్ధరాత్రి కాగానే దొంగతనాలకు పాల్పడం పరిపాటిగా మారింది. వరుస దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు కూడా అప్రమత్తమై ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాలనుకునే వారు ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు ఉంచరాదని లేదా ఇంటికి తాళం వేయకుండా ఎవరో ఒకరిని రాత్రివేళ ఇంటిలో ఉండేటట్టు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా రాత్రివేళ పెట్రోలింగ్ ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వైకాపా కన్వీనర్‌కు ఘన సత్కారం

**లేపాక్షి, జనవరి 13 ప్రభాతవార్త**



వైకాపా మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

మండల వైకాపా కన్వీనర్ నిస్సార్ అహ్మద్‌ను మైనార్టీ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని పేర్కొన్నారు. అనంతరం మండల కన్వీనర్ నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ పార్టీ అధినాయకత్వం తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని ఇంటింటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు బషీర్, మసీద్, పెద్దలు ఉస్మాన్, అయూబ్, శంశుద్దీన్, ఫజులు, అస్లాం, నదీముల్లా, హబీబ్‌సాబ్, మైనార్టీ సెల్ ఇర్ఫాన్, ఫైజుల్లా, న్యామద్, అన్సార్, ముజహీద్, తంజీర్, ముత్తుజా, అజ్మాత్, జమీర్, ఫరూక్, అన్సార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 15 ప్రభాతవార్త:**



ప్రమాదంలో గాయపడిన వ్యక్తి.

కళ్యాణదుర్గం పట్టణంలోని టి సర్కిల్ లో బుధవారం ఆర్టీసి బస్సు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. ఆర్టీసి బస్సును ఢీ కొనడంతో వ్యక్తి కాలికి తీవ్రంగా పయడ్డాడ్డు. స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా కనక జయంతి



కనుక జయంతి ఉత్సవాలు జరుపుకుటున్న దృశ్యం

**కుందుర్పి, జనవరి 15 ప్రభాతవార్త**

కూమకుంటలో ఘనంగా కనకజయంతి ఉత్సవాలు ఆరాధ్య దైవం కనకదాసు జయంతి ఉత్సవాలు తూమకుంట గ్రామంలో పూర్ణకుంభంతో అంగరంగ వైభవంగా త ఊమకుంట గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు రామాంజినేయులు, ముఖ్య అతిథులుగా కురుబ సంఘం మండల అధ్యక్షులు రమేష్, మాజీ కురుబసంఘం మండల అధ్యక్షులు కెపి.గోపాల్, తెనగల్లు గ్రామ సర్పంచు వరలక్ష్మి వెంకటేషులు, బికె.లక్ష్మణమూర్తి, బి.కె.గంగాధర్, బికె.హనుమంత రాయుడు, గంగాధర్, మల్లప్ప, మాజీ సర్పంచు శీనప్ప, బసప్ప, రామాంజి, దేవరాజు, వందలాది మంది క ఉరుబ కులస్తులు పాల్గొన్నారు.

## 18న స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**కణేకల్లు, జనవరి 15 ప్రభాతవార్త:**

జనవరి 18న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కణేకల్లు మండల నాయకులకు సూచించినటున్ల చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ తెలిపారు. రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నివాసంలో పట్టణ వార్డు మరియు 5మండలాల ఇన్‌చార్జీలతో జనవరి 18న స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా రాయదుర్గంలలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం గురించి చర్చించినటున్ల తెలిపారు. కణేకల్లు నుండి పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు రక్తదాన శిబిరమునకు తరలిపోతున్నటున్ల ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కవిటుమాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ తెలిపారు.

## నేటినుండి శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి పంచ జ్యోతుల ఉత్సవం

**- సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం**

**- ఈనెల 16,17 తేదీలలో పంచ జ్యోతుల మహోత్సవం - ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం, జనవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయంలో ఈనెల 16 17 తేదీలలో పంచోతుల మహోత్సవ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇటీవల ఆలయ జీర్ణోద్ధరణ సందర్భంగా నూతనఆలయ గోపుర నిర్మాణం, నూతన ప్రహరీ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఈనెల 16 17 తేదీలలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పంచ జ్యోతుల ఉత్సవానికి ఏర్పాట్లు చేశారు. 16వ తేదీన ఉదయాన్నే పెన్నానది నుండి పవిత్రమైన (పులికాపు) గంగా జలాన్ని తీసుకు వస్తారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద నుండి మహిళల కలిశాల ఊరేగింపుతో, డప్పు వాయిద్యాలతో పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. అనంతరం పెన్నానది గంగాజలంతో శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం 17వ తేదీన సూర్యోదయా త్పూర్వం ప్రాతఃకాలమున శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి పంచ జ్యోతుల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా గండదీపాన్ని స్థానిక ఎమ్మెల్యే అమిలినేనిఈ కార్యక్రమంలో భాగంగానే ఈనెల 16 17 తేదీలలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పంచ జ్యోతుల ఉత్సవానికి ఏర్పాట్లు చేశారు. 16వ తేదీన ఉదయాన్నే పెన్నా నది నుండి పవిత్రమైన (పులికాపు) గంగాజలాన్ని తీసుకువస్తారు. ఈసందర్భంగా పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద నుండి మహిళల కలశాల ఊరేగింపుతో, డప్పు వాయిద్యాలతో పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం పెన్నానది గంగాజలంతో శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం 17వ తేదీన సూర్యోధయాత్పూర్వం ప్రాతఃకాలమున శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పంచ జ్యోతుల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గండదీపాన్ని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జ్యోతి ప్రజ్వలనతో పంచ జ్యోతుల ఉత్సవాన్ని ప్రారంబించనున్నారు. అనంతరం ఆనందకారుల భజన బృందం ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి భజన పాటలతో లయబద్ధంగా నృత్యాలుచేస్తూ శ్రీచౌడేశ్వరి పంచజ్యోతుల ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. శ్రీ అభ్యుదయ పాఠశాల నుండి ప్రారంభమైన జ్యోతుల ఉత్సవం గీతా మందిరం వీధుల గుండా బళ్ళారి మిట్ట, టీ సర్కిల గాంధీ సర్కిల్ వాల్మీకి సర్కిల్ మీదుగ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం వరకు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొని జ్యోతిని తలపై ఉంచి అమ్మవారి జ్యోతుల ఉత్సవంలో పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతుల దర్శనం సర్వపాప హరణం అన్న ఆర్యోక్తికి అనుగుణంగా అమ్మవారి



జ్యోతుల దర్శనానికి దారి పొడవునా భక్తులు వేచి ఉండి భక్తి శ్రద్ధలతో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతుల దర్శనం చేసుకుంటారు. శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద ఆనందభజనకారులు పంచజ్యోతుల విన్యాసాలతో అమ్మవారికి జ్యోతులను సమర్పించుకుం టారు. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని పట్టు వస్త్రాలతో వివిధ పుష్ప మాలలతో వెండి ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా హాజరవుతారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియ వంశోద్భవుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## ఘనంగా పట్టణ కన్వీనర్ శర్మస్ వలి పుట్టిన రోజు వేడుకలు...

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 15 ప్రభాతవార్త:**



పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న శర్మస్‌వలి

కళ్యాణదుర్గం మున్సిపాలిటి కన్వీనర్ శర్మస్‌వలి 44వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రజావేదిక వద్ద కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు మోరేపల్లిన్ల మల్లికార్జున, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, కంబదూరు కన్వీనర్ శివన్న, షాదీమహాల్ అధ్యక్షులు రెహమాన్, మైనార్టీ నాయకులు టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శర్మస్‌వలి మాట్లాడుతూ తెల్లవారు జామున మా ప్రియతమ నేత శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు నా పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీస్సులు తెలపడం చాలా సంతోషన్ని ఇచ్చిందన్నారు. ఉదయం నుండి నా పుట్టిన రోజు సందర్భంగా వివిధ రూపలోన్ల శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాధములు తెలిపారు. మీ ప్రేమ అబిమానాలు ముఖ్యంగా మీ ఆశీస్సులు ఏళ్ళ వేళ్లల ఉండాలని ఆయన కోరారు.

## ఇంటికి పెయింట్ కొడుతూ ప్రమాదం లోకి.. విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి

**డి.హీరేహాళ్, జనవరి 15 ప్రభాతవార్త:**



మృతి చెందిన గణేష్ ఫైల్‌ఫోటో

డి.హీరేహాళ్ మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో బుధవారం ఓ ఇంటికి పెయింట్ కొడుతుండగా విద్యుత్ ప్రమాదంలో ఎరికుల గణేష్(22) అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్లితే సోమలాపురంలో ఇంటికి పెయింట్ కొట్టేందుకు డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ఎరికల వీధిలో నివాసం ఉంటున్న గణేష్, అంజి, తిప్పేస్వామి అనే ముగ్గురు కలిసి పనికి వెళ్లారన్నారు. ఇంటికి బయట భాగంలలో గణేష్ పెయింట్ కొడుతుండగా సర్వీస్‌లైన్‌కు ఉన్న వైర్లు తగిలి ప్రమాదం సంభవించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సంఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## ఘనంగా శ్రీనరసింహస్వామి గ్రామోత్సవం

**గుత్తి, జనవరి 15 ప్రభాతవార్త**



స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాల తోనపాటు గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇంటి ముందు రంగవల్లులతో ఆకర్షనీయమైన ముగ్గులతో ఆకట్టుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట ప్రాంతంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వుంచి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తాదులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో పురవీధులు హోరెత్తాయి.

## శివప్ప మృతదేహానికి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప నివాళులు

**గోరంట్ల, జనవరి 15 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న నిమ్మల కిష్టప్ప

ఎగువగంగంపల్లి పంచాయతీ గోపిదేవరపల్లి తెలుగు దేశంపార్టీ నాయకుడు శివప్ప గత 10 రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం స్వర్గస్తులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప ఆయన మృతికి సంతాపం ప్రకటించి పూలమాలలువేసి నివాళులుఅర్పించి మృతునికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, గంగంపల్లి మాజీ ఎంపిటిసి రంగనాథ్, టవల్ నరసింహులు, జీనవాండ్లపల్లి కిష్టప్ప, గోపిదేవరపల్లి కృష్ణప్ప, గంగంపల్లి నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల విజేతలకు..అవోపా ఆధ్వర్యంలో బహుమతులు

**గోరంట్ల, జనవరి 15 ప్రభాతవార్త**



బహుమతులు అందచేస్తున్న నిర్వాహకులు

పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ అవోపా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలైన ఆర్యవైశ్య సంఘం మహిళలకు నిర్వాహకులు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో కౌలిని పూజ, ద్వితీయ స్థానంలో సరిత సింధు, తృతీయ స్థానంలో పల్లవిలు విజేతలుగా నిలిచారు. వీరితో పాటు కన్సోలేషన్ బహుమతులకు చైతన్య, మమత, అపర్ణ ఎంపిక కావడంతో వారికి అవోపా గౌరవాధ్యక్షులు సుకుమార్‌గుప్తా, అధ్యక్షులు శబరీష్, అడ్వైజర్ రాజేష్, జనరల్ సుక్రటరీ రవితేజ, ట్రెజరర్ రమేష్, జాయింట్ ట్రెజరర్ ఫణీంద్ర, కమిటీ సభ్యుల చేతుల మీదుగా విజేతలకు బహుమతు లను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, అవోపా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చాబాల-జనార్ధనపల్లి నూతన బీటీ రోడ్డు నిర్మించడాన్ని హర్షిస్తూ బైక్ ర్యాలీ

**-రూ.1.20 కోట్ల రూపాయల వ్యయంతో 3.5 కిలోమీటర్ల నూతన రోడ్డు ఏర్పాటు**

**-రాష్ట్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు**

**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**



రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామం నుండి ధర్మపురి మీదుగా జనార్ధనపల్లి వరకు 1.20 కోట్ల రూపాయల వ్యయంతో 3.5 కిలోమీటర్ల మేర నూతన బీటీ రోడ్డు ఏర్పాటు కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి మంగళవారం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

చాబాలగ్రామంనుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ ధర్మపురి మీదుగా జనార్ధనపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా టీడీపీ వజ్రకరూరు, ఉరవకొండ, విడపనకల్లు మండల కన్వీనర్లు నూతేటి వెంకటేశ్వర్లు, ఎన్.విజయభాస్కర్, మారెయ్య, జిల్లాఉపాధ్యక్షులు రేగటినాగరాజు, చాబాల గ్రామమాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తరువాత పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు కొత్తరోడ్లను నిర్మించిఅభివృద్ధికి బాటలు వేస్తోందని కొనియాడారు. అందులో భాగంగా అడుగుతీసి అడుగు వేయలేని విధంగా అధ్వాన్నంగా మారిన చాబాల-జనార్ధనపల్లి రోడ్డును రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేకచొరవతో నూతనరోడ్డును ఏర్పాటుచేయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈసందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేతపయ్యావుల శ్రీనివాసులుకు వారుకృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు, జనార్ధనపల్లి, వేల్పుమడుగు సర్పంచులు చంద్రశేఖర్, జనార్ధన్, తిప్పారెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ బి.సి.మారెన్న, మాజీ సర్పంచ్ పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ బెస్తనాగన్న, నాయకులు ప్యాపిలినాగేంద్ర, గడేకల్లు భీమలింగప్ప, లింగమూర్తి, మహేష్, చంద్ర, రామాంజినేయులు, స్టోర్ నరసింహులు, పవన్, గోపాల్, శేషప్ప, పరమేష్, చిన్నబాబు, సుబ్బరాయుడు, శీనా, కాలేటి రామకృష్ణ, మలకన్న, హనుమంతు, సుధాకర్ పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి సవిత

**రొద్దం. జనవరి 15 ప్రభాత వార్త.**

మండల పరిధిలోని పలు కార్యక్రమాలలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పాల్గొంటారని మండల కన్వీనర్ నరహరి ఒక ప్రకటనలో తెలియజేశాడు గురువారం మధ్యాహ్నాం 12 గంటలకు గోకులం షెడ్డును ప్రారంభించి ప్రభుత్వ వైద్యశాలలో భూమి పూజ అనంతరం నల్లూరు గ్రామంలో బిటి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

04ATP13_04ATP13.qxd 15-01-2025 PM 10:42 Page 1



# యువకులతో క్రికెట్....సొంత గ్రామంలో సంక్రాంతి వేడుకల్లో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

- చిన్ననాటి మధు జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే



గ్రామస్తులతో మాట్లాడుతున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

**శింగనమల, జనవరి 15 ప్రభాతవార్త**

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సంక్రాంతి పండుగ సందర్భంగా తాను పుట్టి పెరిగిన అలంకరాయుని పేట గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్రాల్లోతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, పిల్లలతో కలిసి గోళీలు ఆడారు. ఈ సందర్భంగా ఆయన తన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారుచాలా కాలం తర్వాత సొంత గ్రామానికి వచ్చి సంక్రాంతి సంబరాలను కళ్లారా చూశారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తానే స్వయంగా అడిగి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. మా గ్రామంలో ఉన్నన మస్యలను విన్నాను.. వాటిని పరిష్కరించడానికి శ్రద్ద చూపుతానని తెలిపారు. మొత్తంగా నా గ్రామంలో నా కుటుంబంతో నా వాళ్ల మధ్య సంతోషంగా సంక్రాంతి సంబరాలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.



యువకులతో కలిసి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

# జె.సి క్రికెట్ టోర్నమెంట్ విజేత వెంకటన్న లయన్స్

- అట్టహాసంగా ముగిసిన జె.సి టోర్నమెంట్
- విజేతలకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందచేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జనవరి 15 ప్రభాతవార్త**

జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జె.సి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వెంకటన్న లయన్స్ జట్టు నిలిచింది. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గం లోని క్రీడాకారులను ప్రోత్స హించేందు కు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంట్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తాడిపత్రి వెంకటన్న లయన్స్ వర్సెస్ పెద్దపొలమడ లెవెన్ జట్లు తలపడ్డాయి. మొదట టాస్ గెలిచిన పెద్దపొలమడ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు చేసింది. 99 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన వెంకటన్న లయన్స్ జట్టు 11.5 ఓవర్లలో విజయాన్ని సాధించి జె.సి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. పెద్దపొలమడ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మూడవ స్థానం జూటూరు జట్టు దక్కించుకుంది. జె.సి క్రికెట్ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్ మెన్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా ఎంఆర్‌ఎఫ్ రాజశేఖర్ (జూటూరు), బెస్ట్ బౌలర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా ధన (పెద్దపొలమడ), ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా ఎల్లయ్య (పెద్దపొలమడ) నిలిచారు. టోర్నమెంట్ చివరి రోజు ఉమెన్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో ఉమెన్స్ జట్లు టీం అహిక అండ్ టీం దీర్ దివాకర్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీం అహిక జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 15 ఓవర్లలో 91 పరుగులు సాధించింది. అలాగే 92 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీం దీర్ దివాకర్ జట్టు 11.2 ఓవర్లలో విజయాన్ని సాధించింది. జట్టులోని పూర్ణచంద్రిక 35 పరుగులతో అజేయంగా నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.



చెక్కు అందచేసిన ఎమ్మెల్యే

# సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్



హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన గ్రామస్తులు, తదితరులు

**తాడిపత్రిటౌన్, జనవరి 15 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం చల్లవారిపల్లి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా చల్లా గుణరంజన్ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా తన స్వగ్రామమైన చల్లవారిపల్లిలో సంక్రాంతి వేడుకలు జరుపుకునేందుకు రాగా చల్లవారిపల్లి గ్రామంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లవారిపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తాడిపత్రి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆయనను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ టి.సత్యనారాయణ, టి.కళ్యాణచక్రవర్తి, టి.సంతోష్‌కుమార్, రాజ, షబ్బీర్, రాజకుల్లాయప్ప, బాబు, ఆది, శ్యాంప్రసాద్, చల్లవారిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా పెద్ద చౌడేశ్వరిదేవి పంచమ జ్యోతుల మహోత్సవం

- తెల్లవారుజాము మొదలు ఉదయం వరకు కొనసాగిన జ్యోతులు - ఉత్సవాల్లో పాల్గొన్న కుల గురువు దివ్య జ్ఞానానందగిరిస్వామి
- పెద్దఎత్తున తరలివచ్చిన తొగటవీర క్షత్రియులు, భక్తులు - వైభవంగా గురుగుంట్ల చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ఊరేగింపు





**ఉరవకొండ, జనవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలోని 4వ వార్డులో వెలసిన పెద్ద చౌడేశ్వరిదేవి అమ్మవారి పంచమ జ్యోతుల ఉత్సవాలు బుధవారం తెల్లవారుజామున మొదలు ఉదయం వరకు అత్యంత వైభవంగా జరిగాయి. స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం పుష్యమి బహుళ విదియ మంగళవారం సంక్రాంతి పండుగరోజు ఉదయం తొగటవీర క్షత్రీయుల ఆధ్వర్యంలో కీ॥శే॥ దేవి చౌడప్ప ఇంటినుండి హారతి కళశముతో బయలుదేరి పవిత్ర పినాకిని తోయములు పంచపూర్ణ కుంభములతో తొగటవీర క్షత్రియుల కుల గురువు దివ్య జ్ఞానానందగిరి స్వామి వెంట రాగా పురవీధుల గుండా మేళతాళాల మధ్య పెద్ద చౌడేశ్వరిదేవి ఆలయానికి పులికాపు నీళ్ళు సమర్పించారు. సాయంత్రం గురుగుంట్ల బాల చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిను పట్టణంలో ఊరేగించారు. బుధవారం తెల్లవారుజామున 2:30 గంటలకు స్థానిక చౌడేశ్వరి కాలనీ నుండి పంచమ జ్యోతులు ప్రారంభమై ఉదయం వరకు వీధుల్లో జ్యోతులు ఊరేగింపు కొనసాగగా అడుగడుగునా భక్తులు అమ్మవారికి ఘనము చెబుతూ, కీర్తిస్తూ నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఉదయం 9 గంటల సమయంలో జ్యోతులు అమ్మవారి ఆలయానికి చేర్చారు. సాయంత్రం నెలతిరుగు బాణము కార్యక్రమంలో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల్లో ఉరవకొండ నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో తొగటవీర క్షత్రియులు, భక్తులు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌ను కలిసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జనవరి 15 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌ను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్ సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు ఆయన స్వగ్రామమైన చల్లవారిపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌ను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి కలిశారు.

# సి.సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ



సిసిరోడ్లను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

**బుక్కరాయసముద్రం జనవరి 15 ప్రభాతవార్త**

మండల పరిదిలోని రేకులకుంట,బొమ్మలాటపల్లి గ్రామల్లో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను బుదవారం ప్రారంబించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గుంతల రోడ్లుతో ప్రజలు ఇబ్బందులు పడినారు.2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేయూతతో రాష్ట్రంలో 5నెలల కాలంలోనే వేలకోట్లరూపాయలు వ్యయంచేసి సిసిరోడ్లను ఏర్పాటు చేయడంపట్ల రాష్ట్రప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నరు. బుక్కరాయసముద్రం మండలంలో 3.40కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసి గ్రామల అభివృద్ధిచెందకుండా చేస్తే కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ మంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో నియోజకవర్గంలో సీసీరోడ్లు,డ్రైనేజులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.మండలంలో 39 గోకులం షెడ్లు మంజూరుచేయడం ద్వారా రైతన్నలకు తోడుగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.అనంతరం సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు తిలకించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీపీ సునీత,పసుపుల శ్రీరామిరెడ్డి, రవీంద్ర, లక్ష్మీనారాయణ, రామక్రిష్ణ, ఓబులపతి, కేశన్న, సుదాఖర్‌రెడ్డితోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు

**కదిరి, జనవరి 15 ప్రభాతవార్త**

భారత రత్న అవార్డు గ్రహీత భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు కదిరి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో గత 11 రోజులుగా రాష్ట్ర ఎస్సీ మోర్చఅధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో ఎస్‌టి, ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో క్రికెట్‌పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబిసి మోర్చ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ముగింపు కార్యక్రమానికి విచ్చేసి ఆయన చేతుల మీదుగా క్రీడాకారులకు ట్రోఫిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వాజ్‌పేయి అందించిన సేవలు జాతీయ రహదారుల అనుసంధానంపట్ల ఆయన చూపిన ప్రగతిని లక్ష్మణ్ వివరించారు. ప్రతి ఒక్కరూ వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకుని వారు నడిచిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, రాష్ట్ర నాయకులు ఉత్తమరెడ్డి, పిటి.ఆంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, జిల్లాఉపాధ్యక్షులు డిఎల్ ఆంజినేయులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జనవరి 15 ప్రభాతవార్త బ్యూరో**

సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో పలుప్రాంతాల్లో ఆట-పాటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. మల్లు స్వరాజ్యం కాలనీ, గణేనాయక్ కాలనీ, మహాదేవ్ నగర్‌లో చిన్న పిల్లలకు మ్యూజిక్ చైర్స్ లైమ్ అండ్ స్పూన్, డ్యాన్స్, పాటలు నిర్వహించారు. మహిళలకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, ముగ్గుల పోటీలు పురుషులకు బరువు ఎత్తడం, శ్యాక్‌రేస్, పౌరాణిక పద్యాలు, డ్యాన్స్ తదితర పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా చంద్రిక, అశ్విని, వహిదా వ్యవహరించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, జిల్లా క ఆర్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్, నగర నాయకులు వెంకట, డేవిడ్, రాము, వన్నూర్, శంషాద్, హాజీవలి, షరీష్, కుమార్, రాఘవ, హరి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌ఆర్‌ఎ సీడ్స్‌తో అధిక కంది దిగుబడులు సాధ్యం

**అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 15 ప్రభాతవార్త**

ఎన్‌ఆర్‌ఐ సీడ్స్ కంపెనీకి చెందిన రెడ్ గ్రామ్ సూర్య రకం సాగు రైతులకు లాభాలను ఇస్తోందని ఈ విత్తనం సాగుతో ఎకరాకు పది క్వింటాళ్ళు దిగుబడి వచ్చినట్లు గుంతకల్లు మండలం జి.కొట్టాల గ్రామ రైతు సతీష్ పేర్కొన్నారు. రైతు సాగుచేసిన కందిపొలాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి కంపెనీ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఎ సీడ్స్ కంపెనీకి చెందిన రెడ్ గ్రామ్ సూర్య రకం 10 ఎకరాల్లో సాగు చేసిన ట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు, కంపె నీ ప్రతినిధులు సూచనలు మేరకు అనంతపురం నగరంలోని బస్టాండ్ వద్ద ఉన్న రేవతి సీడ్స్ ,పెస్టిసైడ్స్ షాప్ లో విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశానని, సాగు చేసిన మొత్తంలో కొంత భాగం నూర్పిడి చేయగా ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున దిగు బడి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ లో క్వింటా రూ. 7వేల ధర ఉందని త్వరలో పూర్తి పంటను నూర్పిడి చేసి మార్కెట్కు తరలిస్తానని రైతు తెలిపారు. ఇందుకు సహకారం అందించిన వ్యవసాయ అధికారులు, ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.



కంది పంటను పరిశీలిస్తున్న కంపెనీ ప్రతినిధులు మరియు వ్యవసాయ అధికారులు

# వైభవంగా సవితమ్మ పుట్టినరోజు వేడుక

భారీగా తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు



భారీ కేక్ కట్ చేస్తున్న తెదేపా నాయకులు



మంత్రి సవితమ్మకు భారీ గజమాలతో సత్కరిస్తున్న ఈసీ హరీష్

**రొద్దం. జనవరి 15 ప్రభాతవార్త.**

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత 47వ పుట్టినరోజు సందర్భంగా వద్దాం బస్టాండ్ ఆవరణలో సీనియర్ నాయకులు యువ నాయకులు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సవితమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యకర్తలు నందమూరి అభిమానులు శ్రేయోభిలాషులు మండల నలుమూలల నుండి భారీ ఎత్తున తరలి రావడం జరిగింది. కార్యకర్తలు ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి బాణాసంచి పేల్చి తమ అభిమానం చాటుకున్నా రు. అనంత రం అక్కడి నుండి పెనుగొండకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. పెనుగొండలో ఈసీ హరీష్ మారుతి టైలర్ ఆంజనేయులు యూ నరసింహులు వ్ర ల్ల వ్ర తదితరులు భారీ గజమాలతో మంత్రి సవితమ్మకు స్వాగతం పలకడం జరిగింది. సవితమ్మ. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమోళి రొద్దం నరసింహులు మాధవ నాయుడు వెంకట్రామిరెడ్డి చిన్నప్పయ్య నరహరి టైలర్ ఆంజనేయులు యువ నాయకులు ఈసీ హరీష్ శ్రీనాథ్ చౌదరి అరుణ్ రెడ్డి వీరాంజనేయులు నరసింహులు పవన్ కుమార్ తిరుపాల్ నాయుడు సిద్దన్న అక్బర్ ఆదిశేషు రుద్ర ప్రసాద్ రామకృష్ణ నాగరాజు పెద్ద చిక్కల రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూనెలో పడిన అబ్బాయి మృతి...

**రాయదుర్గం రూరల్, జనవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌరవం పల్లి గ్రామానికి చెందిన నవీన్ నాగలక్ష్మి దంపతుల కుమారుడు శ్రీనివాసులు (03) అనే అబ్బాయి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలుగు నివారణకు ఈనెల 11వ తేదీన నాగలక్ష్మి ఇంట్లో వంట చేసి పూరీలు వేసినను నేను ఇంటికి దించగా అకస్మాత్తుగా ఆ నూనెలో శ్రీనివాసులుని అబ్బాయి పడి తీవ్ర గాయాల పాలయ్యాదన్నారు. వెంటనే తల్లిదండ్రులు గమనించి రాయదుర్గం ప్రభుత్వ చికిత్స తరలించగా మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం నుంచి తల్లిదండ్రులు ఇవి రాలేదని గురయ్యారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







భరతనాట్యం చేస్తున్న చిన్నారి ,జబర్దస్త్ ఫ్రేమ్ కామెడీ చేస్తున్న దృశ్యం ,ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి టౌన్ జనవరి 15 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని శిల్పారామంలో మూడు రోజులపాటు నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం భోగి సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సహకారంతో శిల్పారామం ఏవోరమేష్‌రెడ్డి సిబ్బంది మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా పులివెందుల రాజాడాన్స్ అకాడమీవారు స్థానిక బిల్డర్లు ప్రదీప్, రమేష్ సహకారంతో డాన్స్ లతోపాటు జబర్దస్త్ ఫేమ్ రియాజ్, రాజమోళిల కామెడీ కార్యక్రమాలు హాజరైన ప్రేక్షకులను అలరించాయి. చిన్నారి చైత్ర పౌర్ణమి సినిమాలోని భరతనాట్యమున అనే పాటకు తలమీద దీపం, రెండుచేతులలో సంక్రాంతిదీపాలు పెట్టుకొని బిందెపైచేసిన నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధనృత్యాలతో చిన్నారులు పెద్దలు చేసిన గ్రూప్ డాన్సులు అలరించాయి. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు స్థానిక టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు బెస్త చలపతి, పిసి గంగన్న, మైనార్టీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్‌రెడ్డి, మాజీజెడ్పిటిసి చెన్నకేశవులు తదితరులు బహుమతులు అందజేశారు. బుధవారం కనుమ సందర్భంగా ధర్మవరం నాట్య అకాడమీ అధర్వంలో నృత్యాలు అలరించాయి.